క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టిన వైఎస్సార్ సీపీ నాయకులు



నాదెండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని సోమవారం గ్రామ పార్టీ నాయకులు నిర్వహించారు. తూబాడులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, సర్పంచ్ గోళ్లమూడి కాశియ్య, పార్టీ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గణపవరం ఓసీ ఏరియాలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర రావు, కౌన్సిలర్లు ఆదంవలి, సాగర్‌బాబు, తులం సుధాకర్, పార్టీ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ముస్లింల జీవన ప్రమాణాల వృద్ధి

మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుజేఫా



యడ్లపాడు: ముస్లింల జీవన ప్రమాణాల్లో వెలుగులు రావాలంటే వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం అని పార్టీ యడ్లపాడు మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుజేఫా చెప్పారు. మండలంలోని లింగారావుపాలెం, సొలస, కొండవీడు గ్రామాల్లో సోమవారం రాత్రి మైనార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్, నేటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ కరీమూన్, నాయకులు ఆలోకం వెంకటలక్ష్మీ నారాయణ, షేక్ సుభాని, కనపర్తి ఆలోకం శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ వదూద్‌సాబ్, మస్తాన్‌వలి, సయ్యద్ మస్తాన్ వలి, బాబా కరీముల్లా పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్‌లు ఆవిష్కరణ



రొంపిచర్ల: త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని విప్పర్ల గ్రామంలో ఆయన త్రైత శకం 46, త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు నెలలు, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకాల సారాంశతో క్యాలెండర్‌ను పొందుపరిచారు. ఆంగ్ల తేదీలు, తెలుగు తిథులతో పొందుపరిచి తయారు చేసిన క్యాలెండర్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోధ సేవా సమితి సభ్యులు యద్దనపూడి వీరాంజనేయులు, రామాంజనేయులు, చిర్రా వెంకటరామిరెడ్డి, గంగయ్య, కోటేశ్వరమ్మ, సాంబ్రాజ్యం, పొట్లూరి పుల్లయ్య, స్వర్ణ నరేంద్రతో పాటు విప్పర్లలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ పలు గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచారు. నమూనా ఈవీఎంలను ఓటర్లకు చూపించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రొంపిచర్లలో గ్రామ నాయకులు రెండు రోజులుగా ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని చేస్తున్నారు. అలాగే వి.రెడ్డిపాలెం, బెహరావారిపాలెం, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం జరుగుతుంది. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, పడాల రమణారెడ్డి, కల్లి వెంకటరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డి ప్రచారం నిర్వహించారు.

వినుకొండ సింగారం

- సింగర చెరువు
- బ్రహ్మన్న సారథ్యంలోనే వినియోగంలోకి..
- 270 ఎకరాలకు నిండుకుండ!



సాగర్ జలాలలతో కళకళలాడుతున్న సింగరచెరువు

వినుకొండ(నూజెండ్ల): ఇక్కడ కన్పిస్తున్న భారీ నీటి నిల్వలు చూస్తుంటే సముద్రంలా అనుకుంటే పొరపాటే ... వినుకొండ పట్టణానికి తాగు నీరందించే సింగర చెరువుకు తాగునీటి కోసం నీరు నింపడంతో సముద్రాన్ని తలపిస్తోంది. గతంలో 50 ఎకరాలకు పరిమితమైన సింగరచెరువును స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 270 ఎకరాలను వినియోగంలోకి తెచ్చి భారీ చెరువు నిర్మాణం చేయడంతో 270 ఎకరాలు నీటితో నిండిపోయి నిండుకుండను తలపిస్తోంది.



ఒకవైపు వినుకొండ .. రెండోవైపు విశాలమైన మంచి నీటి చెరువు ఏర్పాటు కావడంతో వినుకొండకు నూతన శోభ సంతరించుకుంది. వినుకొండ పట్టణ జనాభా లక్షకు పైగా ఉంటుంది. ప్రతి రోజూ 5 మిలియన్ల లీటర్ల నీరు అవసరం అవుతుంది. గతంలో ఒకసారి చెరువు నింపితే కేవలం రెండు నెలలు మాత్రమే సరిపోయేవి ప్రస్తుతం 780 మిలియన్ల లీటర్ల నీరు నిల్వ సామర్థ్యం ఏర్పాటు చేశారు. ఒకసారి సాగర్ జలాలతో చెరువు నింపితే ఆరు నెలలపాటు తాగునీటికి కొరత లేకుండా ఉండటంతోపాటు ఇకనుంచి ప్రతి రోజూ తాగునీరు రావటంతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వినుకొండ పట్టణంలో నూతనంగా ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలు, పైపులైను నిర్మాణాలు, పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చారు. జగనన్న హయాంలోనే ఈ బృహత్ కార్యం జరగడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల అభ్యున్నతి



ఎన్నికల ప్రచారంలో కావటితో కలసి వస్తున్న జనం



ప్రచార పత్రం అందజేస్తున్న కావటి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పట్టణంలోని 30,31వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం
- పురుషోత్తమపట్నం వాసులతో మమేకమైన మనోహర్

చిలకలూరిపేట: అన్ని వర్గాల అభ్యున్నతి కోసం.. సంక్షేమ పథకాల కొనసాగింపునకు జగనన్నకు మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు కోరారు. పట్టణంలోని పురుషోత్తమ పట్నం పరిధిలోని 30, 31వ వార్డుల్లో సోమవారం రాత్రి కావటి పర్యటించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అవ్వా తాతలను ప్రేమగా పలకరించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ నవరత్న సంక్షేమ పథకాలను రూపొందించి అధికారంలోకి వచ్చాకా వాటిని పారదర్శకంగా అమలు చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు ఆయా వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతిని కల్పించారన్నారు. ప్రతి పథకంలోనూ, పదవుల్లోనూ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని అక్కాచెల్లెళ్లు గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా కేవలం అర్హతతోనే ఇళ్ల స్థలాలు, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవన, వసతి దీవెన, రైతు భరోసా ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, కాపు నేస్తం వంటి వివిధ రకాల పథకాలతో న్యాయం చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు.

కరోనా వంటి విపత్కర పరిస్థితిలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలే ఆదుకున్నాయన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి ఎంపీఅభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిఅయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో 30, 31వ వార్డుల కౌన్సిలర్లు షేక్ ఖాజా బానూ, విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అల్లీమియా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గాలీబ్‌షా, జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, నాయకులు తోట రామచంద్రరావు, బైరా వెంకట కృష్ణ, బైరా సంఘమిత్ర, విడదల హరినాథబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు క్లస్టర్-2 విడదల కమలేంద్ర, పల్నాడు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్, జేసీఎస్ కన్వీనర్ రవిశాస్త్రీ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కనపర్రులో వైఎస్సార్ సీపీ ప్రచారం

నాదెండ్ల: మండలంలోని కనపర్రు గ్రామంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు పాల్గొననున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. కనపర్రు శివారు గ్రామాలైన మల్లాయపాలెం, మైనంపాడులో ప్రచారం నిర్వహించనున్నందున పార్టీ శ్రేణులు పాల్గొననున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

చిలకలూరిపేటటౌన్: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని బొప్పూడి గ్రామంలో ఈనెల 4వ తేదీన ఓ వ్యక్తి ఫిట్స్‌వచ్చి నేలకు ఒరిగాడు. స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా చిలకలూరిపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అయితే మృతుని పేరు శివ అని మాత్రమే చెప్పాడని అతని పూర్తి వివరాలు తెలియరాలేదని, ఆచూకీ తెలిసిన వారు రూరల్ స్టేషన్ ఎస్ఐ జి.రవికృష్ణ సెల్‌నం: 94409 00220కు సమాచారం అందించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి పలువురు...

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ గత ఐదేళ్లకాలంలో ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి టీడీపీని వీడి తమ పార్టీలోకి చేరుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనీల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని ఆరో వార్డు నుంచి 25 కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరాయి. ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో వారందరికీ ఇరువురు నాయకులు కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు గులామ్ రసూల్ పాల్గొన్నారు.

చేసిన మంచి చెప్పి ఓటు అడిగే ధైర్యం మాకుంది..

పిడుగురాళ్ల: 'మా గత పాలన చూసి.. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండి.' అని ధైర్యంగా ప్రతి వైఎస్సార్ సీపీ నాయకుడు, కార్యకర్త ఇంటింటికి వెళ్లి అడిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారని వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి అన్నారు. పట్టణంలోని 11, 12వ వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కల్యాణ్ 2014 నుంచి 2019 వరకు తమ పాలన నచ్చితే ఓటు వేయండి అని ప్రజలను అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను, గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

జగనన్నతోనే రిజర్వేషన్లకు భద్రత

- కూటమి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు గల్లంతు
- మండల ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జానీబాషా



గొరిజవోలులో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు

నాదెండ్ల: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురైన ముస్లిం సమాజానికి 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మేలు చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జానీబాషా చెప్పారు. గొరిజవోలు గ్రామంలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కల్పించిన 4 శాతం రిజర్వేషన్లతో ముస్లిం సమాజం విద్య, ఉద్యోగ రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. బీజేపీ అనుబంధ టీడీపీ కూటమితో రిజర్వేషన్లతో పాటూ ముస్లిం హక్కులకు సైతం భంగం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నా, టీడీపీ, జనసేన నాయకులు నోరెత్తకుండా, ఖండించకపోవటం వారి వైఖరిని చెప్పకనే చెబుతున్నదన్నారు. గత టీడీపీ పాలనలో ముస్లింలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకుండా దారుణంగా మోసగించారన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్‌నాయుడులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, నాదెండ్ల సొసైటీ చైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి, మైనార్టీనాయకులు షేక్ సుభాని, మస్తాన్‌వలి, గఫూర్, గౌస్‌బాషా, అబ్దుల్‌రహమాన్, ఎండీ రఫీ, జిలానీ ఉన్నారు.

జగనన్న పాలనలోనే అందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- మూడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న తురిమెళ్ల గ్రామస్తులు

రొంపిచర్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయని వివరించారు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. మండలంలోని అలవాల, అచ్చయ్యపాలెం, తురిమెళ్ల గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తమ హయాంలో ఆ గ్రామాలకు ఒనగూరిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లిన డాక్టర్ గోపిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లోని చర్చిలు, దేవాలయాల్లో ప్రార్థనలు, పూజలు నిర్వహించారు.

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రస్తుతం ప్రజలకు అందుతున్న అభివృద్ధి పథకాలన్నీ రానున్న రోజుల్లో కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు, నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయించి పింఛన్‌లు అందుకోవటంలో వృద్ధులను ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారో ఆలోచించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తొలగాలన్నా, మంచి పాలన సౌకర్యాలు అందాలన్నా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, అన్నెం పున్నారెడ్డి, చపారపు గోపాల్‌రెడ్డి, గుండాల వెంకటేష్, సంజీవరెడ్డి, పమ్మి కోటిరెడ్డి, మాబి, గొట్టం సుబ్బాయమ్మ, సైదా, గాజుల మాణిక్యం, వై.విజయకుమార్, కాటం శ్రీనివాసరావు, బందెల సుబ్బారావు, కాల్వ చిన్న, తొర్లకొండ మంగమ్మ, తొలిచూరి రామకోటయ్య, పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేటి ప్రచారం ఇలా

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారం మంగళవారం ఈవిధంగా సాగనుంది. ఉదయం 7 గంటలకు బయలుదేరి దొండపాడు, యల్లమంద, చినతురకపాలెం, గోనెపూడి, గురువాయపాలెం, కోటప్పకొండ, కొండకావూరు, పమిడిమర్రు, యక్కలవారిపాలెం, ఇక్కుర్రులో నిర్వహిస్తారు.



ఎన్నికల ప్రచారం చేస్తు ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



ఎన్నికల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా కుటుంబ సభ్యులు

కుటుంబసభ్యుల ఎన్నికల ప్రచారం

వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు నూజెండ్ల గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. అలాగే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు మణికుమారి, స్వప్న, శ్రీతనయ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వితంరాజుపల్లి, చీకటీగలపాలెం వైఎస్సార్‌సీపీ ప్రచారం



వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి తరలివచ్చిన గ్రామస్తులు



పార్టీ నాయకుల ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

వినుకొండ (నూజెండ్ల): వినుకొండ శివారు గ్రామాలైన చీకటీగలపాలెం, వితంరాజుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులు ఇచ్చి వందల సంఖ్యలో మహిళలు, అభిమానులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వైఎస్సార్, ముఖ్య మంత్రి వైఎస్ జగన్, ఎమ్మెల్యే బొల్లా ఫోటోలను ప్రదర్శిస్తూ డ్యాన్స్‌లు వేస్తూ ఉత్సాహంగా గ్రామ వీధుల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీకి విశేష జనాదరణ లభిస్తుందని అన్నారు. 2014 నుంచి 19 వరకు వినుకొండ శాసనసభ్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భూకబ్జాలు, రేషన్ మాఫియా, మద్యం మాఫియా, నాసిరకం రోడ్లు వేసి వందల కోట్లు ప్రజాధనం కొల్లగొట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. నాడు-నేడు నిధుల కింద పాఠశాలల అభివృద్ధి, గ్రామసచివాలయాల నిర్మాణంతో పాటు వందల కోట్ల సంక్షేమం పథకాల రూపంలో ప్రజలకు మేలు చేకూర్చినట్లు చెప్పారు. వినుకొండలో 100 పడకల ఆస్పత్రి నిర్మానం, హార్టీ కల్చర్, అగిరకల్చర్ కళాశాలల ఏర్పాటు, కూరగాయల మార్కెట్ నిర్మాణం, కొండపైన ఘాట్‌రోడ్డు నిర్మాణం, స్టేడియం, వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్ల చెప్పారు. రానున్న రోజుల్లో మండలాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కూటమి అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో ఓటుతో ఓడించి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వినుకొండలో మరోసారి వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ప్రశాంతంగా బ్యాలెట్ ఓటింగ్



గణపవరంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు క్యూలో ఓటర్లు

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో 2816 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లుండగా, 450 మంది ఓటర్లు ఇతర జిల్లాల్లో వినియోగించుకోనున్నారు. వీటిలో 159 మంది హోం ఓటింగ్‌లో పాల్గొననున్నారు. మిగిలిన 2207 మంది ఓటర్లకు గాను తొలిరోజు 1219 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, రెండోరోజు 691 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడో రోజు మంగళవారం డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, క్లీనర్లు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారితో పాటూ గత రెండు రోజులుగా ఓటు హక్కు వినియోగించుకోలేని వారు సైతం ఓటేయవచ్చని చిలకలూరిపేట రిటర్నింగ్ అధికారి నారదముని అన్నారు. ఇప్పటి వరకూ ఎన్నికల విధులకు ఎంపికకాబడి ఫారం-12 దరఖాస్తు చేసుకోని వారు స్వయంగా మంగళవారం దరఖాస్తు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఏఈఆర్వోలు డీవీబీ వరకుమార్, జ్వాలా నరసింహం, అష్రి ఫున్నిసా బేగం, సీహెచ్ గోవిందరావు పర్యవేక్షించారు. రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, నాదెండ్ల ఎస్సై బలరామ్ రెడ్డి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కావటి

చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు రెండు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. నాలుగు పోలింగ్‌బూత్‌లు పరిశీలించి ఓటింగ్ ఎలా జరుగుతుందో వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గస్థాయి నాయకులతో మాట్లాడారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి



జొన్నలగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితారెడ్డి

నరసరావుపేట రూరల్: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో పట్టంకట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితరెడ్డి తెలిపారు. మండలంలోని రంగారెడ్డిపాలెం, జొన్నలగడ్డ గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అమలుచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మితరెడ్డి సీఎం జగన్ పాలన రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, ఎంపి అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందా చిన్నా, ఎంపీటీసీ ఈల్లా సోనీ, ఉపసర్పంచ్ టి.శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్‌లు దొండెటి అప్పిరెడ్డి, నల్లగంగుల యజ్ఞారెడ్డి, జి.గోవిందు, వై.హనిమిరెడ్డి, రవీంద్రారెడ్డి, చంటి, జి.రామిరెడ్డి, వై.రమణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మాసశివ రాత్రి వేడుకలు

నకరికల్లు: మాసశివ రాత్రి వేడుకలు మండలంలోని నర్సింగపాడులోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్‌శర్మ, పమిడిమర్రు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో విశేషపూజలు చేశారు.

క్లుప్తంగా

త్రైత సిద్ధాంత క్యాలెండర్‌లు ఆవిష్కరణ



రొంపిచర్ల: త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని విప్పర్ల గ్రామంలో ఆయన త్రైత శకం 46, త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు నెలలు, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకాల సారాంశతో క్యాలెండర్‌ను పొందుపరిచారు. ఆంగ్ల తేదీలు, తెలుగు తిథులతో పొందుపరిచి తయారు చేసిన క్యాలెండర్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోధ సేవా సమితి సభ్యులు యద్దనపూడి వీరాంజనేయులు, రామాంజనేయులు, చిర్రా వెంకటరామిరెడ్డి, గంగయ్య, కోటేశ్వరమ్మ, సాంబ్రాజ్యం, పొట్లూరి పుల్లయ్య, స్వర్ణ నరేంద్రతో పాటు విప్పర్లలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు కనపర్రులో వైఎస్సార్ సీపీ ప్రచారం

నాదెండ్ల: మండలంలోని కనపర్రు గ్రామంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్‌నాయుడు పాల్గొననున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. కనపర్రు శివారు గ్రామాలైన మల్లాయపాలెం, మైనంపాడులో ప్రచారం నిర్వహించనున్నందున పార్టీ శ్రేణులు పాల్గొననున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

చిలకలూరిపేటటౌన్: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని బొప్పూడి గ్రామంలో ఈనెల 4వ తేదీన ఓ వ్యక్తి ఫిట్స్‌వచ్చి నేలకు ఒరిగాడు. స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా చిలకలూరిపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అయితే మృతుని పేరు శివ అని మాత్రమే చెప్పాడని అతని పూర్తి వివరాలు తెలియరాలేదని, ఆచూకీ తెలిసిన వారు రూరల్ స్టేషన్ ఎస్ఐ జి.రవికృష్ణ సెల్‌నం: 94409 00220కు సమాచారం అందించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టిన వైఎస్సార్ సీపీ నాయకులు



నాదెండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని సోమవారం గ్రామ పార్టీ నాయకులు నిర్వహించారు. తూబాడులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, సర్పంచ్ గోళ్లమూడి కాశియ్య, పార్టీ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గణపవరం ఓసీ ఏరియాలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర రావు, కౌన్సిలర్లు ఆదంవలి, సాగర్‌బాబు, తులం సుధాకర్, పార్టీ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఇల్లు కట్టించిన స్నేహహస్తాలు



అచ్చంపేట : పెదపాలెంలో రెండు నెలల క్రితం దంతాల నాగరాజు ఇల్లు అగ్నిప్రమాదంలో ఆహుతయింది. దీంతో నిరాశ్రయుడయ్యాడు. స్నేహ హస్తాలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు మేమున్నామంటూ ముందుకొచ్చారు. ఇంటిని నిర్మించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈమేరకు సోమవారం జరిగిన గృహ ప్రవేశ కార్యక్రమంలో స్నేహహస్తాల ప్రతినిధి బృందం పాల్గొంది. స్నేహ హస్తాలు ప్రతినిధులైన ప్రవాసాంధ్రులు కూరపాటి శివరామ్, కొబ్బరి నవీన్, పచ్చ అనిల్, సంస్థ గౌరవ సలహాదారు తుమ్మా శార్రెడ్డి, సంస్థ సమన్వయకర్త తాయి కరీముల్లాబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే అందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- మూడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

రొంపిచర్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయని వివరించారు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. మండలంలోని అలవాల, అచ్చయ్యపాలెం, తురిమెళ్ల గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తమ హయాంలో ఆ గ్రామాలకు ఒనగూరిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లిన డాక్టర్ గోపిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లోని చర్చిలు, దేవాలయాల్లో ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రస్తుతం ప్రజలకు అందుతున్న అభివృద్ధి పథకాలన్నీ రానున్న రోజుల్లో కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు, నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయించి పింఛన్‌లు అందుకోవటంలో వృద్ధులను ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారో ఆలోచించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తొలగాలన్నా, మంచి పాలన సౌకర్యాలు అందాలన్నా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, అన్నెం పున్నారెడ్డి, చపారపు గోపాల్‌రెడ్డి, గుండాల వెంకటేష్, సంజీవరెడ్డి, పమ్మి కోటిరెడ్డి, మాబి, గొట్టం సుబ్బాయమ్మా, సైదా, గాజుల మాణిక్యం, వై. విజయకుమార్, కాటం శ్రీనివాసరావు, బందెల సుబ్బారావు, కాల్వ చిన్న, తొర్లకొండ మంగమ్మ, తొలిచూరి రామకోటయ్య, జమ్మల నాగమణి, మేకల బాల కోటయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న తురిమెళ్ల గ్రామస్తులు

సంక్షేమ పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు

నరసరావుపేట రూరల్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సంక్షేమ, అభివృద్ధి పాలన ద్వారా రాష్ట్రంలోని పేదల జీవితాల్లో వెలుగులు నింపారని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని ఇస్సప్పాలెం, ములకలూరు, పమిడిపాడు గ్రామాల్లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయా గ్రామాల్లో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు. ములకలూరులో ముస్లింలు పెద్ద ఎత్తున పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సిఎం జగన్ నవరత్నాలు పథకాలతో పేదల కన్నీల్లు తుడిచి వారి పేదవులపై చిరునవ్వులు పూయించారని తెలిపారు. మే13న జరిగే ఎన్నికల్లో సిఎంజగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో అలజడులు సృష్టించేందుకు టీడీపీ ప్రయత్నిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బాపట్ల నియోజవకర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌కె హనీఫ్,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ అక్తాబ్, చల్లా నారపరెడ్డి, ఎస్‌కె పొదిలి ఖాజా, పార్టీ మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



పమిడిపాడులో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



రొంపిచర్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ పలు గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచారు. నమూనా ఈవీఎంలను ఓటర్లకు చూపించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రొంపిచర్లలో గ్రామ నాయకులు రెండు రోజులుగా ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని చేస్తున్నారు. అలాగే వి.రెడ్డిపాలెం, బెహరావారిపాలెం, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం జరుగుతుంది. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, పడాల రమాణారెడ్డి, కల్లి వెంటకరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొనగా బుడిగి జంగాల కాలనీలో మాజీ ఎంపీపీ మంగమ్మ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు.

నేడు డాక్టర్ గోపిరెడ్డి ఎన్నికల ప్రచారం ఇలా

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం మంగళవారం ఈవిధంగా సాగనుంది. ఉదయం 7 గంటలకు బయలుదేరి మండలంలోని దొండపాడు, యల్లమంద, చినతురకపాలెం, గోనెపూడి, గురువాయపాలెం, కోటప్పకొండ, కొండకావూరు, పమిడిమర్రు, యక్కలవారిపాలెం, ఇక్కుర్రు గ్రామాల్లో రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు లింగంగుంట్ల, పాలపాడు, సాయంత్రం 5 గంటలకు రొంపిచర్ల మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో డాక్టర్ గోపిరెడ్డి సుష్మిత, సాయంత్రం 5.30కు పట్టణంలో 40 మంది వైద్యబృందం ప్రచారం నిర్వహించనున్నారు.

రెండో రోజు ప్రశాంతంగా బ్యాలెట్ ఓటింగ్



నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో 2816 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లుండగా, 450 మంది ఓటర్లు ఇతర జిల్లాల్లో వినియోగించుకోనున్నారు. వీటిలో 159 మంది హోం ఓటింగ్‌లో పాల్గొననున్నారు. మిగిలిన 2207 మంది ఓటర్లకుగాను తొలిరోజు 1219 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, రెండోరోజు 691 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడో రోజు మంగళవారం డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, క్లీనర్లు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారితో పాటూ గత రెండు రోజులుగా ఓటు హక్కు వినియోగించుకోలేని వారు సైతం ఓటేయవచ్చని చిలకలూరిపేట రిటర్నింగ్ అధికారి నారదముని అన్నారు. ఇప్పటి వరకూ ఎన్నికల విధులకు ఎంపికకాబడి ఫారం–12 దరఖాస్తు చేసుకోని వారు స్వయంగా మంగళవారం దరఖాస్తు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఏఈఆర్వోలు డీవీబీ వరకుమార్, జ్వాలా నరసింహం, అష్రిఫున్నిసా బేగం, సీహెచ్ గోవిందరావు పర్యవేక్షించారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల అభ్యున్నతి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పట్టణంలోని 30,31వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం
- పురుషోత్తమపట్నం వాసులతో మమేకమైన మనోహర్



ఎన్నికల ప్రచారంలో కావటితో కలసి వస్తున్న జనం

చిలకలూరిపేట: అన్ని వర్గాల అభ్యున్నతి కోసం.. సంక్షేమ పథకాల కొనసాగింపునకు జగనన్నకు మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని వైస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు కోరారు. పట్టణంలోని పురుషోత్తమ పట్నం పరిధిలోని 30, 31వ వార్డుల్లో సోమవారం రాత్రి కావటి పర్యటించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అవ్వా తాతలను ప్రేమగా పలకరించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ నవరత్న సంక్షేమ పథకాలను రూపొందించి అధికారంలోకి వచ్చాకా వాటిని పారదర్శకంగా అమలు చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు ఆయా వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతిని కల్పించారన్నారు. ప్రతి పథకంలోనూ, పదవుల్లోనూ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని అక్కాచెల్లెళ్లు గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా కేవలం అర్హతతోనే ఇళ్ల స్థలాలు, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవన, వసతి దీవెన, రైతు భరోసా ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, కాపు నేస్తం వంటి వివిధ రకాల పథకాలతో న్యాయం చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు.

కరోనా వంటి విపత్కర పరిస్థితిలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలే ఆదుకున్నాయన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచు కోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి ఎంపీఅభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిఅయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో 30, 31వ వార్డుల కౌన్సిలర్లు షేక్ ఖాజాబానూ, విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అల్లీమియా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గాలీబ్‌షా, జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, నాయకులు తోట రామచంద్రరావు, బైరా వెంకట కృష్ణ, బైరా సంఘమిత్ర, విడదల హరినాథబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు క్లస్టర్–2 విడదల కమలేంద్ర, పల్నాడు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్, జేసీఎస్ కన్వీనర్ రవిశాస్త్రీ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి



జొన్నలగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి

నరసరావుపేట రూరల్: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో పట్టంకట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుస్మితరెడ్డి తెలిపారు. మండలంలోని రంగారెడ్డిపాలెం, జొన్నలగడ్డ గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అమలుచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మితరెడ్డి సీఎం జగన్ పాలన రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, ఎంపి అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందా చిన్నా, ఎంపీటీసీ ఈల్లా సోనీ, ఉపసర్పంచ్ టి.శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్‌లు దొండేటి అప్పిరెడ్డి, నల్లగంగుల యజ్ఞారెడ్డి, జి.గోవిందు, వై.హనిమిరెడ్డి, రవీంద్రారెడ్డి, చంటి, జి.రామిరెడ్డి, వై.రమణారెడ్డి పాల్గొన్నారు.

25 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్, డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ గత ఐదేళ్లకాలంలో ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి టీడీపీని వీడి తమ పార్టీలోకి చేరుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనీల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని ఆరో వార్డు నుంచి 25 కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరాయి. ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో వారందరికీ ఇరువురు నాయకులు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు గులామ్ రసూల్, డాక్టర్ మేకల చంద్రకిరణ్, జి.అచ్యుతరావు, మైలేరి మార్కు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ముస్లింల జీవన ప్రమాణాల వృద్ధి

మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుజేఫా



యడ్లపాడు: ముస్లింల జీవన ప్రమాణాల్లో వెలుగులు రావాలంటే వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం అని పార్టీ యడ్లపాడు మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుజేఫా చెప్పారు. మండలంలోని లింగారావుపాలెం, సొలస, కొండవీడు గ్రామాల్లో సోమవారం రాత్రి మైనార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్, నేటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ కరీమూన్, నాయకులు ఆలోకం వెంకటలక్ష్మీ నారాయణ, షేక్ సుభాని, కనపర్తి ఆలోకం శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ వదూద్‌సాబ్, మస్తాన్‌వలి, సయ్యద్ మస్తాన్‌వలి, బాబా కరీముల్లా తదితరుల పాల్గొన్నారు.

జగనన్నతోనే రిజర్వేషన్లకు భద్రత




గొరిజవోలులో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు

నాదెండ్ల: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురైన ముస్లిం సమాజానికి 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మేలు చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జానీబాషా చెప్పారు. గొరిజవోలు గ్రామంలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కల్పించిన 4 శాతం రిజర్వేషన్లతో ముస్లిం సమాజం విద్య, ఉద్యోగ రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. బీజేపీ అనుబంధ టీడీపీ కూటమితో రిజర్వేషన్లతో పాటూ ముస్లిం హక్కులకు సైతం భంగం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నా, టీడీపీ, జనసేన నాయకులు నోరెత్తకుండా, ఖండించకపోవటం వారి వైఖరిని చెప్పకనే చెబుతున్నదన్నారు. గత టీడీపీ పాలనలో ముస్లింలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకుండా దారుణంగా మోసగించారన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్‌నాయుడులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, నాదెండ్ల సొసైటీ చైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి, మైనార్టీనాయకులు షేక్ సుభాని, మస్తాన్‌వలి, గఫూర్, గౌస్‌బాషా, అబ్దుల్‌రహమాన్, ఎండీ రఫీ, జిలానీ ఉన్నారు.

వినుకొండ సింగారం

- సింగర చెరువు
- బ్రహ్మన్న సారథ్యంలోనే వినియోగంలోకి..
- 270 ఎకరాలు నిండుకుండ!



సాగర్ జలాలతో కళకళలాడుతున్న సింగరచెరువు

వినుకొండ(నూజెండ్ల): ఇక్కడ కన్పిస్తున్న భారీ నీటి నిల్వలు చూస్తుంటే సముద్రంలా అనుకుంటే పొరపాటే ... వినుకొండ పట్టణానికి తాగునీరందించే సింగర చెరువుకు తాగునీటి కోసం నీరు నింపడంతో సముద్రాన్ని తలపిస్తోంది. గతంలో 50 ఎకరాలకు పరిమితమైన సింగరచెరువును స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 270 ఎకరాలను వినియోగంలోకి తెచ్చి భారీ చెరువు నిర్మాణం చేయడంతో 270 ఎకరాలు నీటితో నిండిపోయి నిండుకుండను తలపిస్తోంది.

ఒకవైపు వినుకొండ .. రెండోవైపు విశాలమైన మంచినీటి చెరువు ఏర్పాటు కావడంతో వినుకొండకు నూతన శోభ సంతరించుకుంది. వినుకొండ పట్టణ జనాభా లక్షకు పైగా ఉంటుంది. ప్రతి రోజూ 5 మిలియన్ల లీటర్ల నీరు అవసరం అవుతుంది. గతంలో ఒకసారి చెరువు నింపితే కేవలం రెండు నెలలు మాత్రమే సరిపోయేవి ప్రస్తుతం 780 మిలియన్ల లీటర్ల నీరు నిల్వ సామర్థ్యం ఏర్పాటు చేశారు. ఒకసారి సాగర్ జలాలతో చెరువు నింపితే ఆరు నెలలపాటు తాగునీటికి కొరత లేకుండా ఉండటంతోపాటు ఇకనుంచి ప్రతి రోజూ తాగునీరు రావటంతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వినుకొండ పట్టణంలో నూతనంగా ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలు, పైపులైను నిర్మాణాలు, పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చారు. జగనన్న హయాంలోనే ఈ బృహత్ కార్యం జరగడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

